# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

**పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.** * * *


## -- "**వినయము**" Humility--


జాయిసీ మోరిస్ By Joyce Morris 09/03/01


చాలా నెలల క్రితం ప్రభువు చెప్పాడు, అదేమిటంటే ఆయన మీద ఆధారపడే వారిని ఆయన యందు విశ్వాసముంచే వారిని ఆయన యొక్క విశ్రాంతిలోనికి తీసుకురావటానికి ఆయన ఇష్ట పడుతున్నాడు. మానవుడు వాక్యమును, విశ్వాసమును రెండింటి ని ఏకం చేసి తన పరిస్థితులకు అన్వయించు కోలేక పోయినట్లయితే ఆయన విశ్రాంతి లో ప్రవేశింప లేడు. **హెబ్రీ 4:9-10 కాబట్టి దేవుని ప్రజలకు విశ్రాంతి నిలిచి యున్నది. ఎందుకనగా దేవుడు తన కార్యములను ముగించి విశ్ర మించిన ప్రకారము ఆయన యొక్క విశ్రాంతి లో ప్రవేశించిన వాడు కూడా తన కార్యములను ముగించి విశ్రమించును.**

దేవుడు ఆత్మను విశ్రాంతి లోనికి తీసుకొస్తున్నాడు. ఆత్మ అనేకమయిన ఆలోచనలను కలిగిఉంటుంది. ఈ ఆలోచనలు మీమనసులో ఉన్న శాంతిని, సంతోషాన్ని దూరం చేస్తాయి.

ఒక విషయము ఏమిటంటే, ప్రభువు వినయము మరియు అణుకువ గురించి మాట్లాడుతూనే ఉంటాడు. మెల్కీసెదెకు క్రమం చొప్పున నీటి బాప్తిస్మము తీసుకున్న ప్రతీవారు శ్రమల గుండా వెళ్ళవలసి వస్తుందని మనకు తెలుసు. ఈ విధమయిన ప్రయాణము మనము కొనసాగించినట్లయితే దేవుడు మనలను పరిశుద్ధత అనే స్థలానికి తీసుకువెళతాడు. నీవు సజీవ యాగమై ఉన్నావు. ఈ సజీవ యాగమె దహన బలిగా మార బోతోంది. నేను మిమ్మల్ని భయ పెట్టాలనుకోవటం లేదు, కాని దేవుడు దహించు అగ్నియై యున్నాడు. దీని గురించిన అందమైన భాగము ఏమిటంటే జీవితము వున్నచోట మరణము ఉంది. సిలువ, పునరుత్థానము ఇవి అన్నీ కలిసి పనిచేస్తాయి. నీ ఆత్మ నీలో వున్న వ్యర్ధమైన వాటిని దహించునంతగా, క్రీస్తును ఎంత ఎక్కువగా నీవు అంగీకరిస్తావో, అంత ఎక్కువగా పునరుత్థాన శక్తి నీలో నుండి ప్రవహిస్తుంది. నీటి బాప్తిస్మము తీసుకున్న ప్రతి ఒక్కరు కొంతకాలము అరణ్య మార్గము గుండా ప్రయాణించవలసి వస్తుంది. తరువాత దేవుడు ఆమార్గము నుండి బయటకు తీసుకు వస్తాడు. అరణ్య మార్గము యొక్క ఉద్దేశ్యము, నిన్ను పరీక్షించి విధేయత లోనికి తీసుకురావటం. ఒక పద్దతి ప్రకారము దేవుడు మనలను ఇలాంటి పరిస్థితులలో ఉంచుతాడు. **మత్తయి 3:16,17 - యేసు బాప్తీస్మము పొందినవెంటనే నీళ్ళలో నుండి ఒడ్డుకు వచ్చెను. ఇదిగో ఆకాశము తెరువ బడెను. దేవుని ఆత్మ పావురము వలె దిగి తనమీదికి వచ్చుట చూచెను. మరియు ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు. ఈయన యందు నేనానందించు చున్నానని యొక్క శబ్దము ఆకాశము నుండి వచ్చెను. మత్తయి 4:1 - అప్పుడు యేసు అపవాదిచేత శోధింపబడుటకు ఆత్మ వలన అరణ్యమునకు కొనిపోబడెను.**

పొలము బయట ఉండే అడవి గుర్రాన్ని మీరు ఎప్పుడైనా చూశారా? మనము అడవి గుర్రాల్లాంటి వారమే. మనము చాలా బాధలు, దు:ఖాలు, అపజయాలతో ఈ లోకంలో వుండే వారము. తరువాత దేవుడు మన జీవితాలను పట్టుకుని ఆయన ప్రేమను

ప్రత్యక్ష పరచు కోవటం మొదలు పెట్టాడు. ఆయన ప్రేమగల దేవుడని, ఆయన నిజంగా మనయెడల శ్రద్ధ గలిగినవాడని మనము చూశాము.

గుర్రాన్ని అదుపు చేయటం వచ్చేవరకు నీవు గుర్రాన్ని నడపలేవు. గుర్రాన్ని ఎలానడపాలో దేవునికి తెలుసు, అంతేకాకుండా నిన్ను, నన్ను కూడా ఎలా నడపాలో ప్రభువుకి తెలుసు. సహజంగా గుర్రాన్ని నడపటం ద్వారా దాన్ని అదుపు చెయ్యగలవు. గుర్రము ఎప్పుడూ తన వీపుమీద నుండి నిన్ను త్రోసి వేయుటకు ప్రయత్నిస్తుంది.నీవు గుర్రము మీద కూర్చుని గుర్రపు స్వారీ చేయుటను ఎప్పుడూ ఇష్టపడదు. ఎందుకంటే స్వేచ్ఛగా పొలము బయట అది ఏమి చేయాలను కుంటుందో అది చేయుటకు మాత్రమే యిష్ట పడుతుంది. ఆకస్మాత్తుగా దాని యజమాని వచ్చి దానిని తన అదుపులోనికి తీసుకుంటాడు. ఈ విధంగానే దేవుడు కూడా చేస్తాడు. దేవుడు నీ యజమాని. గుర్రములాగా, నిన్ను ఆయన అదుపులోనికి తీసు కుంటాడు. అనేక రకాల పద్ధతుల ద్వారా ఆయన నిన్ను అదుపుచేస్తూ ఉంటాడు. మొదటిగా దేవునిలోనికి వెళ్ళటం మొదలు పెట్టినపుడు నీవు అదుపు చేయబడవు. మనము పూర్తిగా దేవునికి విధేయులగుటకు ఇష్ట పడము, ఆయన ఆధీనములో ఉండుటకు ఇష్టపడము.

నీవు ఒక అడవి గుర్రాన్ని తీసుకొని, స్వారీ చెయ్యటం మొదలు పెట్టినట్లయితే, మొదటిగా గుర్రము నిన్ను అవతలకు నెట్టి వేస్తుంది. గుర్రము అహంకారము, గర్వము అధికారము కలిగి ఉంటుంది. ఎవరో తనమీద కూర్చుని తనను అదుపులో పెట్టాలను కోవటం తనకు ఇష్టం ఉండదు, మానవుడు కూడా అంతే.

మనమెలాంటి వారమో దేవునికి తెలుసు. మన అంత రంగము, బాహ్యము ఎలా ఉందో ఆయనకు తెలుసు. ఎన్ని అహంభావ ఆలోచనలు మనము కలిగి ఉన్నామో ఆయనకు తెలుసు. అహంభావము, గర్వము కలిగి ఉండే కాలము కాదు ఇది. **ఎందుకంటే ప్రభువు దినములో ఉన్నాము, ఆ దినమున నరుల అహంకార దృష్టి తగ్గింవబడును. మనుష్యుల గర్వము అణగ ద్రొక్కబడును. (యెషయా 2:11)** అందుచేతనే దేవుడు ప్రతి ఒక్కరి మనసులోను పనిచేస్తున్నాడు. నీ ఆలోచనా విధానంలో ఆయన జోక్యం చేసుకుంటున్నాడు. క్రీస్తుకు వ్యతిరేకంగా వచ్చే ప్రతీ ఆలోచనను నీవు గమనించినట్లు చేసి, వాటిని క్రీస్తు దగ్గరకు తీసుకువచ్చినపుడు దహించి వేస్తాడు. **2 కోరింథీ 10:5 లో మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును వడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి...** దేవుడు ఒక పద్ధతి ప్రకారం మనలను ఆదుపులో ఉంచుతాడు. ఆయన అతి త్వరగా ఈ పనిచేయనందుకు ఆయనకు వందనాలు. ఆయన క్రమముగా చేస్తాడు. ఆయన చాలా త్వరగా ఈ పనిచేసినట్లయితే మన ఆత్మ కృంగిపోతుంది. దేవుడు మృధువైన వాడు, ప్రేమగలవాడు. ప్రతి ఒక్కరిని ఎలా విధేయత లోనికి తీసుకుని రావాలో అయునకు తెలుసు. మనలను గురించి ఎవరూ ఏమీ చెయ్యలేని స్థితికి తీసుకొస్తాడు. ఇశ్రాయేలీయులను ఈ విధంగానే చేశాడు. ఐగుప్తు బానిసత్వము నుండి అంతేకాకుండా లోకములో నుండి వారిని విడిపించిన తరువాత వారికి ఆహారము లేని పరిస్థితిలోనికి తీసుకువచ్చాడు.

దేవుడు ఇదే పరిస్థితిని మనకు కూడ కలిగిస్తున్నాడు. మనకు ఏ పరిస్థితిలో ఆయన అవసరం ఉందో ఆ పరిస్థితికి తీసుకొస్తాడు. నీకు అన్నీ ఉన్నట్లయితే, ఆయన అవసరత నీకు అక్కరలేదు. నీకు ఏదైనా కొదువుగా ఉన్నప్పుడుమాత్రమే ఆయన నీకు అవసరము. ఇలా జరిగినపుడు ఆయనతో నీవు మాట్లాడవలసిన అవసరత ప్రార్థించవలసిన అవసరత ఉంది.

నేను లోర్టన్‌లో ఉన్న జైలుకి వెళ్ళి పరిచర్య చేసినపుడు వాళ్ళెంత

గానో దేవుని వలన ఆశీర్వదించ బడ్డారు. నేను రెండు, మూడు వారాలు వారిని చూడలేదు. అయితే వారిని దేవుడు దీవించాడో లేదో వారు ఆయనను మరచి పోయారు. ప్రజలు చేస్తున్నది అదే. వారు దేవుని ప్రార్ధన చేయటం మొదలు పెడతారు, దేవుడు వారిని దీవించటం మొదలు పెడతాడు. తరువాత వారు ఈ విధమైన ఆలోచన కలిగిఉంటారు. ఈ రోజు నువ్వు నాకు అవసరం లేదు. నాకు అంతా బాగానే ఉంది. కాబట్టి నీతో మాట్లడవలసిన అవసరత నాకు లేదు. ఈవిధంగా మనము దేవుని నుండి బయటకు వచ్చేయటం మొదలు పెడతాము.

మనము దేవునితో నడవటం మొదలుపెట్టినపుడు ఆయన సహవాసాన్ని ఆయన సన్నిధిని అనుభవించగలుగుతాం. అందు వలన ప్రభువుయొక్క దీవెన మనమీద ఉంటుంది. అలాకాకుంటే నాకు అంతా బాగానే ఉంది. నాకు దేవునితో అవసరం లేదు అని నీవు అనుకున్నప్పుడు దేవుడు నీ జీవితంలో ఏదో ఒక పరిస్థితిని అనుమతించి, దాని ద్వారా నీవు మరల ఆయన దగ్గరకు వచ్చి ప్రతిదినము ఆయన మనలను ప్రేమించుటకు మనతో సహవాసం చేయుటకు ఆయన ఇష్టపడుచున్నాడని నీవు తెలుసుకొనేటట్లు చేస్తాడు.

దేవుని రాజ్యము అంటే ఏమిటి? **<u>రోమా 14:17. దేవుని రాజ్యము భోజనమును, పానమును కాదుగాని, నీతియు, సమాధాన మును పరిశుద్ధాత్మ యందలి ఆనందమునై యున్నది.</u>** దేవుని రాజ్యము నీలోనే ఉంది. అయితే అక్కడ ఒక రాజు ఉన్నాడు. ఆ రాజు మన ప్రభువును రక్షకుడైన యేసు క్రీస్తు. ఆయన నీకు ప్రభువుగా వుండాలని ఆశిస్తున్నాడు.

ఆయన రాజులకు రాజు. ఆయన నీ జీవితానికి రాజుగా నీ నిర్ణయాలకు అధిపతిగా ఉంటాడు. నీవు చేసే ప్రతి పనిలోను ఆయన ఉండాలనుకుంటున్నాడు. నీ ప్రణాళిక లన్నిటిలోను ఆయన ఉండాలని ఆశపడుతున్నాడు. ఆయన నీకు రాజుగా ఉండి, నీ హృదయ సింహాసనం మీద ఆసీనుడై ఉండటానికి ఇష్టపడు తున్నాడు. నీ ద్వారా ఆయన తన నిర్ణయాలను అమలు చెయ్యటానికి ఇష్ట పడుతున్నాడు.

దేవుడు ఎందుకు మనలను తన అదుపులో ఉంచుకోవటానికి ఇష్ట పడుతున్నాడు.ఎందుకంటే ఈ ప్రపంచానికి తనను తాను ప్రత్యక్షపరచుకోవటానికి. మనము ఎల్లప్పుడు ఆయనకు అనుకూలంగా లేకపోయినట్లయితే తనను తాను ఎలా ప్రత్యక్షపరచుకోగలడు? మనలో ఆయన ఏకమై ఆయన జీవితాన్ని మన ద్వారా ప్రత్యక్షపరచుకోవటానికి ఇష్టపడుతున్నాడు. మనవ జాతికి ఆయన యొక్క అధికారము మహిమను అయన స్వరూపమును తెలియజేయుటకు ఇష్టపడుతున్నాడు. ఎవరయితే ప్రభువును వారి జీవితాలలోకి అనుమతించి ఆయన స్వాధీనములోనికి రావటానికి ఇష్టపడతారో వారి కొరకు ప్రభువు చూస్తున్నాడు. దేవుడు ఆయన పనిని నీతో సంపూర్తిచేసినపుడు, నీవు ఆయన కొరకు చేసినది ఏమీ కాదు అని తెలుసుకుంటావు. ఆయన అధికారమునకు నిన్ను నీవు అప్పగించుకున్నపుడు నిజమయిన జీవములోనికి అనగా సమాధానము, సంతోషములోనికి వస్తావు. నీ జీవితమంతటికి ఒక నిరీక్షణ కలిగి ఉంటావు. జీవమును కొల్పోయిన నీవు యేసు ద్వారా జీవము సంపాదించు కుంటావు. అదే ప్రాణమును రక్షించు కొనగోరితే దాని కోల్పోతావు. **<u>మత్తయి 16:25-26 తన ప్రాణమును రక్షించు కొనగోరువాడు దాని పోగోట్టు కొనును. నా నిమిత్తము తన ప్రాణమును పోగోట్టుకొను వాడు దానిని దక్కించు కొనును. ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగోట్టుకొంటే అతనికేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యియ్యగలడు.</u>** మన గృహంలో దేవుడు ఉంటాడు. అయితే మనము

ఇలా అంటాము. దేవా, నీవు ఆగదిలో ఉండు, లేదా ఈ గదిలో ఉండు మిగిలిన గదులను నాకు వదిలెయ్యి. ఎందుకంటే ఈ గదులలో నా సొంత విషయాలను నేను చేసుకోవాలి అంటుంటాము. దేవుడు ఆయన బిడ్డలలో వ్యాపించి ఉంటాడు. నీలోను, నాలోను వ్యాపించి ఉంటాడు. నీలోను నాలోను ఆయన వ్యాపించి ఉన్నందుకు నేను సంతోషిస్తున్నాను. మనలను ఎలా స్వాధీన పరచుకోవాలో ఆయనకు తెలుసు. అందుకు నేను సంతోషిస్తున్నాను.

యోసేపును మంచి ఉదాహరణగ చెప్పుకోవచ్చు. యోసేపు యెడల ఒక ఉద్దేశ్యాన్ని దేవుడు కలిగి యున్నాడని మనకు తెలుసు. దీనిని చదువుచున్న ప్రతీ ఒక్కరి యెడల ఒక ప్రత్యేక ఉద్దేశ్యాన్ని కలిగి ఉన్నాడు. నీవు ఎంత చిన్నవాడివైన పరవాలేదు. నీ జీవితం కొరకు ఆయన ఒకఉద్దేశ్యాన్ని కలిగి ఉన్నాడు. ఆదిలోనే నీ యెడల దేవుడు ఒక ప్రణాళికను, ఒక ఉద్దేశ్యాన్ని కలిగిఉన్నాడు. ఆయన నిన్ను ఎరిగియున్నాడు. **రోమా 8:29 ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్టుడ గునట్లు, దేవుడెవరిని ముందె రిగెనో వారు తన కుమారునితో సారూప్యము గలవారగుటకు వారిని ముందుగా నిర్ణయించెను.** నీకొరకైన ఒక ప్రణాళిక ఉందని నీవు గ్రహించవలసిన అవసరత వుంది. దేవుడు ఆయన సమయంలో ఆయన మార్గంలో ప్రతీ ఒక్కరిని మేల్కోలిపే వాడుగ ఉన్నాడు. మన జీవితాలను ఆయన స్వాధీనములో ఉంచు కోవటానికి యిష్టపడు చున్నాడని మనం చూస్తాం. ఆయనను ఆవిధంగా చేయనివ్వక పోయినట్లయితే ఆయన మన జీవితాలలో దిద్దుబాటును తీసు కొస్తాడు.

అమెరికాలో ఇప్పుడు జరుగుతున్నది యిదే. మనదేవుడు ప్రేమగల దేవుడు. పాత నిబంధన కొత్త నిబంధనలో కూడా ఈ విధమయిన దిద్దుబాటు ఆయన తీసుకు వచ్చాడు. దేవుని తీర్పు భూమి మీదికి వచ్చినపుడు ప్రజలు దేవుని భయము కలిగి నీతిని నేర్చు కుంటారు. దేవుని తీర్పు మనకు దిద్దుబాటుగా ఉండి నీతిని నేర్పిస్తుంది. **యెషయా 26:9. "రాత్రివేళ నా ప్రాణము నిన్ను ఆశించుచున్నది. నాలోనున్న ఆత్మ ఆసక్తితో నిన్ను ఆశ్రయించుచున్నది. నీతీర్పులు లోకమునకు రాగా లోకనివాసులు నీతిని నేర్చు కొందురు".**

గుర్రములు అదుపులో ఉంచుటకు ఒక పద్దతి ఉన్నట్లుగానే నిన్ను నన్ను అదుపులోఉంచుటకు కూడా ఒక పద్దతి ఉంది. దేవుడు నిన్ను తన స్వాధీనములో ఉంచుకోవడానికి చేసే ప్రయత్నంలో నీమనను ఆశించినట్లుగ కాకుండ నీ ఆశలు, నీ జీవిత విధానము, నీ ఆలోచనా విధానము నీ ప్రవర్తన అంతా మారిపోతుంది. యేసు మాత్రమే నిన్ను ఆవిధంగా మార్చగలడు. ఆయన వలె, ఆయన లా మాట్లాడుటకు, ఆయనవలె ప్రవర్తించుటకు ఆయన స్వరూపం లోనికి మారుస్తాడు. మనము ఆయనతో ఏకమైయుండాలని ఆయన శక్తి మనద్వారా ఈ ప్రపంచానికి ప్రత్యక్షపరచబడాలని దేవుడు కోరుకొంటున్నాడు. ప్రభువు మృధువైనవాడు ఎవరు ఎంతవరకు. చేయగలరు అనేది ఆయనకు తెలుసు.

గుర్రాన్ని అదుపులో తీసు కున్నపుడు దాని నోటిలో ఒక కళ్ళెంను ఉంచుతారు.దానిని కలిగి యుండటంను బట్టి దాని యజమాని ఏవైపుకు త్రిప్పితే అవైపుకు మాత్రమే తిరుగ గలదు. దేవుడు నీ జీవితాన్ని కూడా ఈ విధముగ తను కోరుకున్న విధానంలో ఉండాలని ఆశిస్తున్నాడు. ఆవిధంగా ఉన్నప్పుడు మాత్రమే ప్రభువు మహిమ నీలో కనబడుతుంది.

మనము అందరము శ్రమల ద్వారా వెళతాము. ఈ విధంగా వెళ్ళడం అనేది విధేయతలోనికి తీసుకొనిరావటానికి ఇది ఒక పద్దతి. ఈ పత్రిక చదువుచున్న ప్రతి ఒక్కరూ కూడాదేవునికి చెందిన వారు దేవుని కొరకు ప్రత్యేకించబడినవారు.

మనము మనకు చెందినవారము కాదు. దేవుని సహాయము లేకుండ మన సొంత ఆలోచనలు చేసుకుందాము అనుటకు మనకు అవకాశము లేదు. అలా గనుక మనము చేసినట్లయితే మనము సమస్యలలో పడతాము. నీవు అనేకమయిన నిర్ణయాలు చేయగలవు కాని అవి అమలు చేసేముందు దేవుని అలోచనను వెదకటం నేర్చుకో. దేవుని నుండి నీకు జవాబు రాకపోయి నట్లయితే నీవు ముందుకు వెళ్ళవద్దు.

జోసఫ్ వెళ్ళిన స్థలములో దేవుడు జోసఫ్‌ను కొంత శ్రమలో ఉంచవలసి వచ్చింది.

నీవు కొన్ని ఆలోచనలు కలిగి యుంటావు. కాని అవి దేవునికి సంబంధించినవి అయి ఉండక పోవచ్చు.కాబట్టి నీవు ఖచ్చితంగా వేరొక శ్రమ ద్వారా వెళ్ళవలసి వస్తుంది.

ప్రతి మానవుడికి, అతడు దేవుని తెలసుకున్న వారైనా, తెలుసుకోని వారైనా, అతనికి ఒక కాలముంది. ఈ ప్రపంచంలో జీవిస్తున్న ప్రతీ మనిషి కూడా వేరు వేరు కాలాల గుండా వెళ్ళవలసి ఉంది. ఈ ప్రపంచంలో ప్రతీ మనిషి కూడా వార్ధక్య దశను అనుభవిస్తారు. ఈదశ మనిషిని దీనునిగా చేస్తుంది. వృద్ధాప్యంలో ఉండే మనిషిని నీవు గమనించావా? చాలా మంది వృద్ధాప్యమునకు వచ్చేసరికి చాలా దీనత్యము కలిగి ఉంటారు. దేవుని ఎరిగినప్పటికి ఎరగకపోయిప్పటికి మానవుడు తన జీవితకాలములో తను అనుభవించిన అనేక శ్రమలమూలంగా తాను దీనత్వాన్ని నేర్చుకుంటాడు. ప్రతీ వ్యక్తిలో ఈలాంటి మార్పులు నీవు చూడగలవు.

మనమందరము చెట్టులాంటివారము. క్రీస్తులో మీ వేరులు నాటబడాలి. ప్రతీ చెట్టు సారము కలిగియుంటుంది. ఈ సారము అవసరమైనపుడు ఉపయోగపడుతుంది. మనజీవితాలకు సారము యేసు క్రీస్తు. సహజంగా చూస్తే చెట్టులో ఉన్న సారము వేరులలోకి వెళుతుంది. యేసు క్రీస్తు నీలో ఉండుట కూడా ఇలాంటిదే. తుఫానులు వచ్చినా లేక శ్రమలు వచ్చినా యేసు నీతో ఉంటే నీకు చాలు. చెట్టు ఆకులు రాలే ముందు అందమైన రంగులోనికి మారుతుంది. ఆ సమయంలో చెట్లను చూచినపుడు రకరకాల రంగులతో చాలా అందంగా ఉంటాయి.

చెట్టు నుండి ఆకులు రాలిపోయినపుడు అవి చాలా బోడిగా ఉంటాయి. మనలను దీనత్వములోనికి తీసుకుని రావటానికి దేవుడు కొన్ని సార్లు అరణ్య మార్గములో ఉంచుతాడు. ఈ మార్గములో మనము ఆకురాలిపోయి నూతనంగా చిగురిస్తున్న చెట్టులా మన హృదయంలో దాగి ఉన్నవి అన్నీ బయటకు వస్తాయి. మన హృదయంలో ఉన్న ప్రతీ విషయము బయటకు రావాలి. మూసివేయ బడినవన్నీ తెరువబడాలి. వసంత ఋతువులో చిగురిస్తాయి అని ఎదురు చూడకూడదు. క్రీస్తు అనే జీవజలాల చేత దేవుడు కొన్ని మొక్కలను స్థాపించాడు. ఈ మొక్కలు చాలా బలముగా మారతాయి. ఈ మొక్కల వేరులు ప్రభువు యొక్క అవగాహనలో వాక్యపు లోతులో క్రీస్తులో నాటబడిఉంటాయి. ఈ విధంగా నాటబడిన మొక్కల ఆకులు దేశాలను స్వస్థపరచే ఔషధముగా ఉంటాయి.

**యెహెజ్కేలు 47:12 నదీ తీరమున ఇరుప్రక్కల ఆహార మిచ్చు సకలజాతి వృక్షములు పెరుగును, వాటి ఆకులు వాడిపోవు, వాటి కాయలు ఎప్పటికిని రాలవు. ఈ నది నీరు పరిశుద్ధ స్థలములో నుండి పారుచున్నది గనుక ఆ చెట్లు నెల నెలకు కాయలు కాయును. వాటి పండ్లు ఆహారమునకును వాటి ఆకులు ఔషధమునకును వినియోగించును.**

నేను దేవుని స్వభావమును గురించి మాట్లాడుతున్నాను. వారు దేవుని ఫలాలు కాబట్టి సృష్టికి సేవ చేసి స్వస్థతను కలిగించే సామర్ధ్యము వారికి ఉంది. ఈ చెట్లు 12 రకాల ఫలాలను అందిస్తాయి. ఈ విషయమే ప్రకటన

గ్రంథంలో చెప్పబడింది. నదికి ఈ ప్రక్కన ఆ ప్రక్కన చెట్లు ఉన్నాయి. అవి ఫలాలను అందిస్తాయి. ఆ ఫలాలు ఏమంటే ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘ శాంతము, దయాళుత్వము, మంచితనము, మృదుత్వము. **ప్రకటన 22:2 లో ఈ విధంగా వుంది. ఆపట్టణపు రాజవీధి మధ్యను ప్రవహించే నది యొక్క ఈ వలను ఆవలను జీవ వృక్షముండెను. అది నెలనెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును.** దేవునికి కోపం త్వరగా రాదు అనే విషయం నీకు తెలుసా? అది ఆయన స్వభావము.

శ్రమల ద్వారా నీవు ఓర్పును నేర్చుకోవాలి. శ్రమల ద్వారా దేవుడు ఓర్పును నీలో అభివృద్ధి చేస్తాడు. యాకోబు 1:2-4, **నా సహోదరులారా మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునపుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అను నాంగులు, ఏవిషయములో నైనను కొదువ లేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింప నీయుడి.** దేవుడు తన స్వభావమును నీలో తీసుకు రావటానికి కొన్ని శ్రమలు నీలో ఉంచి నీలో ఓర్పును తీసుకువస్తాడు. ఆ విధంగా దేవుని స్వభావం పొందుకుంటావు. ఈ పనులు అన్నీ ఆయన ఎలా చేస్తున్నాడు అనే విషయం మనకు చాలా ఆసక్తిని కలిగిస్తుంది.

దేవుడు ఈ పని ఎందుకు చేస్తున్నాడు ? ఆయన ప్రణాళిక యేమిటి ? దేవుడు కోరుకున్న ఆ స్థలంలోనికి నీవు రావాలంటే ఇవన్నీ నీవు గ్రహించ గలగాలి. ఇది వరకు ఎన్నడూ లేనివిధంగా క్రీస్తులో వినయము కలిగి నడుచుకునే సమయం ఆసన్నమైనది. ఎందుకనగా గర్వము నాశనమునకు నడుపును. నీ అహం, నీ గర్వం తలెత్తినపుడల్లా దేవుని ఆత్మనుండి పడిపోవటం మొదలెడతావు. ఆదిలో ఆదామునకు ఇదే జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు ఇలానే జరుగుతుంది. ఏమీ మారలేదు. గుర్రపు రౌతు గుర్రాన్ని తన ఆధీనములోనికి తెచ్చుకున్నట్లుగా, ప్రతీ వ్యక్తిని తండ్రి తన ఆధీనములోనికి తెచ్చుకుంటాడు. కొన్నిసార్లు గుర్రం పారిపోతుంది. గుర్రానికి నీవు శిక్షణ ఇచ్చే సమయంలో అది పొలంలోనికి పారిపోయి, తన యిష్టానుసారంగా ఉంటుంది. అయితే యజమాని దాని వెనకాల పరుగెడతాడా? లేదు. దేవుడు కూడా నీ వెనకాల పరుగెత్తడు. దేవుడు ఓర్పుతో ఎదురుచూస్తాడు. సంవత్సరాల తరబడి ఆయన ఎదురు చూడవచ్చు. ఆఖరికి గుర్రము తన యజమాని తనను ఎలా పెంచి పోషించాడో ఎలాంటి ప్రేమను చూపించాడో గుర్తు చేసుకుంటుంది. యజమాని ఎల్లప్పుడు దయ గలిగి మాట్లాడతాడు. లూకా : 15:32 (తప్పి పోయిన కుమారుడు) యేసు క్రీస్తు గుర్రాల మీద వస్తున్నాడు. ఆ గుర్రాలు ఎవరంటే నీవు, నేను. దేవుని బిడ్డలు ఎవరయితే ఆయన శిక్షను భరించి ఆయన ఆధీనములోనికి వస్తారోవారు దీనులుగా మార్చబడతారు. **ప్రకటన 19:11-14 మరియు పరలోకము తెరువబడియుండుట చూచితిని. అప్పుడిదిగో, తెల్లని గుర్రము ఒకటి కనబడెను. దాని మీద కూర్చుండి యున్నవాడు నమ్మకమైన వాడును, సత్యవంతుడును అను నామము కలవాడు. ఆయన నీతిని బట్టి విమర్శ చేయుచు యుద్ధము జరిగించు చున్నాడు. ఆయన నేత్రములు అగ్ని జ్వాల వంటివి. ఆయన శిరస్సు మీద అనేక కిరీటములుండెను. వ్రాయబడిన యొక నామము ఆయనకు కలదు. అది ఆయనకే గాని మరి ఎవరికిని తెలియదు. రక్తములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొని యుండెను. మరియు దేవుని వాక్యము అనునామము ఆయనకు పెట్టబడి పరలోకమందున్న సేనలు**

**శుభ్రమైన తెల్లని నార బట్టలు ధరించుకొని తెల్లని గుర్రములెక్కి ఆయనను వెంబడించు చుండిరి.** యేసుక్రీస్తు దీనికి ఉదాహరణ, ఆయన దీనుడు, సాత్వికుడు, వినయము గలవాడు. ఆయన ప్రతీ విషయాన్ని తన తండ్రి చిత్త ప్రకారము చేశాడు గాని తన యిష్ట ప్రకారం చెయ్యలేదు. దేవా! నీతో తిరుగుటకు నీవు నాకు చెప్పిన పనులు చేయటానికి నాకు సమయం లేదు. నా పనులు నాకున్నాయి అని ఆయన అనలేదు. యేసుక్రీస్తు పునరుత్థానుడైన తరువాత కూడా పేతురు తన జీవితములో ప్రభువు ఏ ఉద్దేశ్యమును కలిగి ఉన్నాడో అది చెయ్యకుండా, మరల చేపలు పట్టుకోవడానికి బయలుదేరి తన తోటి వారిని కూడా పిలుస్తున్నాడు. **యోహాను 21:3 సీమోను పేతురు - నేను చేపలు పట్టబోదునని వారితో అనగా - వారు మేమును నీతో కూడా వచ్చెదమనిరి. వారు వెళ్ళి దోనె ఎక్కిరి గాని ఆ రాత్రి యేమియు పట్టలేదు.** చేపలు పట్టడానికి వెళుతున్నాను అని ప్రభువుతో ఒక్కమాట కూడా చెప్పలేదు. తన సొంత నిర్ణయాన్ని తీసుకున్నాడు. చాలా సార్లు మనము కూడా పేతురులా ఉంటున్నాము. ప్రభువా ఈ రోజు ఈ పని చెయ్య మంటావా అని అడగటం లేదు. మన జీవితంలో ఉండే ప్రతీ దినము ఆయనకు చెందినదే, మనము ఆయన పరికరాలము అనే విషయాన్ని మనము తెలుసుకోవాలి. మనము ఆయనలో జీవిస్తున్నాము. ఆయనలో కదులుతున్నాము. ఆయనతోనే మన జీవితం ప్రారంభమైనది. మనలో ఆయన జీవిస్తున్నాడు. మనలో నడుస్తాడు. మన ద్వారా ఆయన మాట్లాడతాడు. దేవా!ఈ రోజు నేను ఎక్కడ ఉండాలనుకుంటున్నావు?నేనేమి చెయ్యాలని కోరుకొంటున్నావు? ఏ ప్రణాళికను కలిగి యున్నావు ? నీవు ఏ పని చేస్తున్నప్పటికి ఆ పనిలో నీవు ఒక వెలుగువలె ఉండాలి. నీవు ఎక్కడ ఉన్నప్పటికి అక్కడ వెలుగు వలె ప్రకాశించాలి. ఇశ్రాయేలీయులు కానాను యాత్రలో దేవుడు వారిని నడిపిస్తున్నాడు అని వారు తెలుసుకోలేక పోయారు. వారికి అది చాలా కష్టమైపోయింది. భవిష్యత్తు గురించి ప్రణాళికలు వేసుకునే ప్రజలము మనము.

ఇశ్రాయేలీయులకు దేవుడు ఏ రోజుకు ఆరోజు ఆహారం దయ చేసేవాడు అనే విషయం చాలా ఆసక్తికరమైనది. శనివారం నాడే రెండు రోజులకు సరిపడే ఆహారం ఇస్తాడు. ఆహారన్ని దాచి పెట్టడం వలన అది పాడవుతుంది. దేవుడు ఈ క్రింది ఉదాహరణ ద్వారా అర్థం చెప్పటానికి ఆశ పడుతున్నాడు. నా దగ్గర డబ్బు లేని సమయంలో కొన్ని వేల డాలర్లు బాకీ పడ్డాను. ఇదంతా ఎలా తీర్చాలి అని నేను ఆలోచిస్తుండగా దేవుడు నాతో అన్నాడు, జాయిసీ! ఈ అప్పు అంతా ఎప్పుడు తీర్చాలి? 10వ తారీఖున తీర్చాలి అని చెప్పాను. మంచిది, అయితే ఈ రోజే తీర్చాలనుకుంటున్నావా? లేదు అని చెప్పాను. మరయితే ఏమిటి ఇంత కంగారుగా ఉన్నావు ? ఈ రోజు నీకు ఆహారం లేదా? ఉంది ప్రభువా అన్నాను. ఈరోజు ఉండటానికి నీకు నివాసము లేదా? ఉంది ప్రభువా. మరయితే ఎందుకు కంగారు పడతావు? ఈ రోజు జీవితం ఈ రోజు జీవించు. రేపటి గురించి కంగారు పడకు అని ప్రభువు చెప్పాడు. ఇది నేర్చుకోవటానికి నాకు కొన్ని సంవత్సరాలు పట్టింది. జాయిసీ! నీవు ఎప్పుడు అభివృద్ధి అవుతావు? నీ అవసరాలను గురించి చింతించటం ఎప్పుడు మానేస్తావు? డబ్బుకోసం ఆలోచించటం ఎప్పుడు మానేస్తావు? ప్రతీదినము మొదట నా యెడల శ్రద్ధ కలిగి నా చిత్తమును జరిగించు. మత్తయి 6:33 లో ఈవిధంగా ఉంది. **కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి, అప్పుడవన్నియు మీకు అనుగ్రహింపబడును.**

ప్రతీ దినము నా వాక్యమును నీవు ఆచరణలో పెడితే అది పనిచేయటం నీవు చూస్తావు. మనము అభివృద్ధిలోకి వచ్చే వరకూ దేనిని గురించి కంగారు పడకూడదు.

ఇతరుల అవసరతలు చూడటం మొదలు పెట్టాలి. వారు ఏ అవసరతలో ఉన్నారో గమనించి వారికి ఏ విధంగా నేను సహాయం చెయ్యగలను ప్రభువా! అని ప్రభువును అడిగినపుడు, నీ అవసరతలు అనుకోకుండా తీర్చబడతాయి అని నీకు తెలుసా? ఇవన్నీ ఎలా జరుగుతాయి అంటే నీవు దేవునికి విధేయత చూపించడం వల్లనే. ఇవే దేవుని రాజ్య ప్రధాన సూత్రాలు. మత్తయి 6:25-33.

**ద్వితీయోప దేశకాండము 8:2 చదివితే మరియు నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో, లేదో నిన్ను శోధించి నీ హృదయములోనున్నది తెలుసుకొనుటకు నిన్ను అణచు నిమిత్తము అరణ్యములో ఈ నలుబది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసికొనుము.**

దేవుడు ఇశ్రాయేలీయులను వారి అవిధేయత వలన, మొండితనము వలన వారిని అరణ్య మార్గములో ఉంచాడు. నీవు తల్లివి లేదా తండ్రివి అయితే నీ పిల్లలకు ఏమి కావాలో అవి ఇస్తావు. వారికి ప్రతీ దినము కావలసిన ఆహారము, బట్టలు, మొదలగునవి అన్నీ ఇస్తావు. పిల్లలు వారిని ప్రేమించే తల్లిదండ్రులు వారికుండగా వారు దేని గురించి కంగారు పడరు. ప్రభువు అంటున్నాడు, చిన్న పిల్లల వలె మనము ఆయన మీద ఆధారపడమంటున్నాడు. వారు దేని విషయము చింతించరు. మరేమి చేస్తారు? చక్కగా ఆడుకుంటారు. సంతోషముగా ఉంటారు.దేవుడు కృపగలిగినవాడు. మీ పిల్లలు బాల్య దశ నుండి యవ్వన దశకు వచ్చినట్లే, దేవుని బిడ్డలకు కూడా జరుగుతుంది.

కొందరు ఎదిగి పరిణతి చెందుతారు. మీ పిల్లలు ఎదిగి పరిణతి చెందినపుడు వారు ఎదురు తిరగటం మొదలు పెడతారు అని నీవు గమనించావా? జాన్ ఈ పని చెయ్యి అంటావు. నేను చెయ్యను, నాకు చెయ్యాలని లేదు అంటాడు.అలా అన్నా సరే తల్లిదండ్రులు అదే విషయాన్ని మరలా చెప్తూ ఉంటారు. నీ పిల్లలు నీవు చెప్పిన మాట వినక పోయినట్లయితే నీవు చాలా దుఃఖిస్తావు. ఎందుకంటే వారంటే నీకు ఇష్టం. వారియెడల శ్రద్ధ కలిగియున్నావు గనుక. దేవుడు ఆయన బిడ్డలు అవిధేయులుగా అవిశ్వాసులుగా ఎదురు తిరిగేవారుగా ఉంటే ఆయన ఎంత దుఃఖిస్తాడో నీవు అర్ధం చేసుకోగలగాలి. నీ పిల్లలు నీకు ఎదురు తిరిగినపుడు, మాట వినని వారుగా ఉన్నప్పుడు నీవు ఎంత బాధను అనుభవిస్తావో అలాగే నీవు దేవుని మాటను విననప్పుడు ఆయన కూడా ఆ విధంగానే బాధపడతాడు అనే విషయాన్ని నీవు గ్రహించాలి. ఇది ఖచ్చితమైన ఉదాహరణ.

గుర్రపు రౌతు తనను విడిచి దూరంగా వెళ్లిపోయిన గుర్రం కొరకు సహనముతో కనిపెడతాడు. గుర్రం తిరిగి వచ్చిన తరువాత నువ్వు తిరిగి వస్తావని నేను చెప్ప లేదా అని అనడు. తప్పిపోయిన కుమారుడు ఓటమితో తిరిగివచ్చినప్పుడు ఆ తండ్రి అతనిని ఎలా ఆదరించాడో ఆ విధంగా దేవుని నుండి దూరంగా వెళ్లిపోయిన నీవు తిరిగి ఆయన దగ్గరకు వస్తే ఆయన నిన్ను దగ్గరకు చేర్చుకోవడానికి ఇష్టపడుతున్నాడు.

గుర్రాన్ని కళ్ళెం తీసుకుని లాగిపట్టుకొని లొంగదీసుకుని దానిని మోకాళ్ళ మీద వంగేలా చేస్తారు అనే విషయం నీకు తెలుసా? అలా మోకరిల్లేటప్పుడు అది చేసే లొంగుబాటు సకిలింపును నీవు విన్నావా? పూర్తిగా తన యజమానికి తనను తాను సమర్పించు కుంటున్నాను అనే విధంగా ఉంటుంది. అలాగే దేవుడు నిన్ను నన్ను ఆయనకు లోబడేటట్లు చేస్తాడు.

యోసేపు తనను తాను పూర్తిగా దేవునికి సమర్పించుకున్నాడు. తాను విడిచిపెట్టవలసిన వస్త్రాలను విడిచిపెట్టిన కారణంగా దేవుడు అతనిని ఉన్నత స్థలములో ఉంచాడు. కరువు కాలంలో యోసేపును ప్రజలను పోషించేవాడుగా ఉంచాడు.

**ద్వితీయోపదేశ కాండము 8:2 నిన్ను అణచు నిమిత్తమును**

**అరణ్యములో ఈ నలువది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసుకొనుము.** 40 అనే నంబరు శ్రమలను సూచిస్తుంది. 40 దినాలు అరణ్యంలో ఉండవలసిన అవసరత ఒక్కయేసు క్రీస్తుకు తప్ప మరెవ్వరికీ లేదు. ప్రభువు ఇశ్రాయేలీయులను 3 రోజులలో వాగ్దాన దేశంలో ప్రవేశపెడతాను అని ప్రభువు చెప్పినట్లుగా బైబిలు చెప్తుంది.

వాగ్దాన దేశములోనికి ప్రవేశించటం అంటే దేవుని రాజ్యము మరియు పరిపూర్ణతలోనికి ప్రవేశించటం. ఇశ్రాయేలీయులు వారి తిరుగుబాటు స్వభావము, సణుగుడు,ఫిర్యాదులు మొదలగు వాటి కారణముగా వారు ప్రవేశించలేక పోయారు. దేవుడు వాళ్లను తీసుకెళ్ళి అయోమయపు స్థితిలో ఉంచాడు అని వాళ్ళకు దేవుని మీద కోపం వచ్చింది. అక్కడ వారికి త్రాగుటకు నీరు లేదు. వారు ఫిర్యాదు చేశారు. తమను తాము దేవునికి అప్పగించుకొని ఆయన మీద ఆధారపడే ప్రదేశానికి దేవుడు వాళ్ళను తీసుకు వచ్చాడు. చాలామంది ఆ వాగ్దాన దేశంలో ప్రవేశించలేక పోవటం ఆసక్తికరమైన విషయం. వారు వాగ్దాన దేశములోనికి ప్రవేశించ లేక పోవటానికి కారణం వారు దేవుని మాటను తిరస్కరించి ఆయన ఆదేశాలు అనుసరించలేక పోయినందువలన. అందుచేత వారు అరణ్యములో నశించిరి. నాశన మార్గం అనేది ఒకటి ఉంది. ఆ మార్గంలో వెళ్ళేవారు అనేక మంది ఉన్నారు. వారు తమ యిష్టానుసారముగా తమ ఉద్రేకాలను, తమ మనస్సులను అనుసరించి నడుస్తున్నారు. వారు జీవమునకు నడిపే ఇరుకు మార్గంలో లేరు. **మత్తయి 7:13-14 ఇరుకు ద్వారమున ప్రవేశించుడి. నాశనమునకు పోవుద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునై యున్నది. దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు.**

జీవనమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునైయున్నది. దాని కనుగొనువారు కొందరే.

జీవమునకు పోవు ద్వారము చాలా ఇరుకైనది. యేసును వెంబడించేవారు మాత్రమే ఈ ద్వారములో ఉంటారు. యేసును వెంబడించుట అనేది అన్ని వేళల్లోను సులభముకాదు. ఏ కారణము లేకుండానే తిరస్కరించబడతావు. తక్కువగా చూడబడతావు, ద్వేషించబడతావు. అవన్నీ దేవుని ప్రణాళికలో భాగము. లోకము నన్ను ద్వేషించింది గనుక మీరు కూడా ద్వేషించబడుదురు అని ప్రభువు చెప్పాడు. లోకములో శరీర ఆశల ప్రకారము నడిచేవారు మిమ్మల్ని ద్వేషిస్తారు. ఎందుకంటే ఆత్మానుసారంగా నడిచే వారిని వారు ఇష్టపడరు గనుక ఎల్లప్పుడు సంతోషంగా ఉండేవారిని చూడటానికి వారు ఇష్టపడరు. వారు ఎలాంటి దుఃఖములో ఉన్నారో అలాంటి పరిస్థితులలోనే ఇతరులు కూడా ఉండాలని వారు ఆశిస్తారు.

యేజెబెలు దేవుని ఉపదేశాలను, లేక ఆయన అధికారాన్ని తన జీవితంలో అంగీకరించలేదు గనుక ఆమె జీవితానికి నాశనమును తెచ్చుకుంది. నేను దేవునికి విధేయత చూపించాలనుకోవటం లేదు. దేవుని వెంబడించాలనుకోవటం లేదు. నేను నాయిష్టాన్ని చెయ్యాలనుకుంటున్నాను. ఈ విధమైన ఆలోచనల ద్వారా మనము శ్రమలను తెచ్చుకొని నరకాన్ని సృష్టించుకుంటాము.

**ద్వితీయోపదేశకాండము 8:2 మరియు నీవు ఆయన ఆజ్ఞలను గైకొందువో లేదో నిన్ను శోధించి నీ హృదయములో ఉన్నది తెలుసుకొనుటకు నిన్ను అణచు నిమిత్తమును అరణ్యములో ఈనలువది సంవత్సరములు నీ దేవుడైన యెహోవా నిన్ను నడిపించిన మార్గమంతటిని జ్ఞాపకము చేసుకొనుము.**

కొన్నిసార్లు నీ హృదయంలో ఏముందో నీకు తెలియదు. కాని దేవునికి తెలుసు. ప్రతీ వ్యక్తిలో ఎంత అహం, గర్వం, అవిశ్వాసం, భయం వున్నాయో ఆయనకి తెలుసు.

కొన్నిసార్లు దేవుని యందు నమ్మకముంచటానికి భయపడుతూ ఉంటాము. దేవుని ఆధీనంలోనికి రావటానికి కొంత సమయం 30 లేదా 40 సంవత్సరాలు పడుతుంది. ఎందుకు ప్రతీవ్యక్తి ఈ విధమైన పరిస్థితులు గుండా వెళ్లవలసి వస్తుంది. ఆయన ఆజ్ఞలను నేను పాటిస్తున్నానో లేదో, నా హృదయంలో ఉన్నది ఏమిటో తెలుసుకోవటానికి ఆయన నన్ను పరీక్షించాడు. ఆయన నన్ను ఆకలితో బాధపెట్టి మన్నాతో పోషించి నన్ను దీనత్వంలోనికి తీసుకువచ్చాడు. దేవుడు ఆయన కొరకు ఆకలిగొనే స్థితికి నిన్ను తీసుకువస్తాడు. నీవు ఆయన్ని వెంబడించాలాని ఆశిస్తున్నాడు. **<u>ద్వితీయోపదేశకాండము 8:3 లో ఆహారము వలననే గాక యెహోవా సెలవిచ్చిన ప్రతీమాట వలన నరులు బ్రతుకుదురని నీకు తెలియజేయుటకు ఆయన నిన్ను అణచి నీకు ఆకలి కలుగజేసి, నీవే గాని నీపితరులే గాని యెన్నడు ఎరుగని మన్నతో నిన్ను పోషించెను</u>**. దేవుడు చెప్తున్నాడు. నీవు నీ స్వంత ఆహారమును తయారుచేసుకో. నీవు నీ స్వంత డబ్బును కలిగియుండు. నీ స్వంత జీవితాన్ని జీవించు. నీ స్వంత బలముతో నీవేదైనా చేసుకో. కాని నీవు ఏమి చెయ్యాలని నేను కోరుకుంటున్నానంటే నాయందు విశ్వాసముంచు. నా వాక్యమును నీ జీవితానికి అన్వయించు. ఎందుకంటే "మానవుడు రొట్టె వలన మాత్రము కాదు గాని దేవుని నోట నుండి వచ్చు ప్రతీ మాట వలనను జీవించును" దాని అర్ధము బయట విషయాలు ఎలా ఉన్నాయి అని చూడవద్దు. దేవుని వాక్యమును నమ్మి ఆయన యందు విశ్వాసముంచడమే. దేవుడు నీకు ఏదయినా చేస్తానని చెప్తే అది చేస్తాడు. నీవు కలిగియున్న ప్రణాళికను బట్టి నీవు అనుకున్న సమయంలో ఆయన చెయ్యడు. ఆయన నీతో చెస్తానని చెప్పిన విషయాన్ని నీవు నమ్మాలి. నీవు నమ్మినట్లయితే నమ్మినట్లుగానే ప్రవర్తించాలి. నీవు నమ్మక పోయినట్లయితే సణుక్కుంటావు పిచ్చివాడిలా కోపగించుకుంటూ ఉంటావు. కంగారు పడతావు, నీరసపడతావు, నిద్రను కోల్పోతావు. ఫిలిప్పీ4:19 లో వ్రాసినట్లుగా దేవుని వాక్యము నమ్మట అనేది చాలా ప్రాముఖ్యము.

కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును. నీవు దేవుని నుండి ఏ ఆశీర్వాదము నయినా ఆశించినట్లయితే విశ్వాసపు ఆత్మను పొందుకోవాలి. ఎందుకంటే అన్ని ఆశీర్వాదాలు పరలోకపు స్థలాల్లో ఉన్నాయి. <u>ఎఫెసీ 1:3 **మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క తండ్రి యగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తు నందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతీ ఆశీర్వాదమును మనకనుగ్రహించెను.**</u>

నీవు లోక సంబంధమైన మనస్సు, సణుగుడు, ఫిర్యాదు, పిచ్చి కోపముతో ఉన్నట్లయితే దేవుడు నీ కొరకు సిద్ధపరచిన ఆశీర్వాదములను నీవు స్వతంత్రించుకొనలేవు.

నాకు చలి కాలంలో జరిగిన ఒక అనుభవము గుర్తుకు వస్తుంది. అది ఫిబ్రవరి నెల, మాయింట్లో వేడి అనేది లేదు. మాయింట్లో వేడి కొరకు పెట్టుకున్న కుంపటి కొలిమి విరిగి పడింది. అదే సమయంలో మా నాన్న గారికి స్ట్రోక్ వచ్చిన కారణంగా ఆయనను చూడటానికి వెళ్ల వలసిఉంది. బయట ఉష్ణోగ్రత జీరో దిగువున ఉంది. నేను రెండు జతల చలి కోట్లు, రెండు జతల జీన్స్, గ్లోవ్స్ ధరించి యున్నాను. మా యింట్లో గడ్డకట్టేటంత చలి ఉంది. వేడి ఎంతమాత్రము లేదు. ఈ సంఘటనకు ముందు ఒక వ్యక్తి నాతో చెప్పాడు. దేవుడు నిన్ను దీవిస్తున్నాడు అని. ఆ సమయంలో నాకు ఒక కంబళి అవసరమైఉంది. అది చినిగిపోయింది. నా యింటికి రంగు వేయవలసిఉంది. అంతేకాకుండా నాకు ఖచ్చితంగా కుంపటి కొలిమి అవసరమై ఉంది. నేను జీవిత భీమా కంపెనీకి ఫోన్ చేసి నా అవసరతలు వారితో చెప్పాను.

అమ్మా మేము ఎవరికీ హిటర్

కొనలేదు. ఖచ్చితంగా మేము ఎవరికీ హీటర్ పంపించే స్థితిలో లేము అని చెప్పారు. దేవుడు మూడు రోజులు ఎదురు చూడమని నాతో చెప్పాడు. మూడవ రోజు నా పరుపు మీద నేను పడుకుని ఏడుస్తున్నాను. దేవా ! నాకు గడ్డకట్టేటంత చలిగా వుంది. నేను సోమవారం విమానంలో వెళ్ళాలి అని నీకు తెలుసుకదా! నేనేమి చెయ్యను అని ఏడుస్తున్నాను. అప్పుడు నేను ఒక పాటను విన్నాను. అది దేవుడు ఇప్పుడే నిన్ను ఆశీర్వదిస్తున్నాడు. దేవుడు నీకు ఏమి చెయ్యబోతున్నాడో నీవు చూడలేక పోవచ్చు కాని ఇప్పుడే దేవుడు నిన్ను ఆశీర్వదిస్తున్నాడు అనే పాట. దేవుడు నాతో చెప్తున్నాడు. నీ సణుగుడు, నీ ఫిర్యాదులు ఆపు. కన్నీళ్ళు తుడుచుకో. ఏడుపు ఆపు. ఇది ఆనందించే సమయం. నీకు ఆశీర్వాదము కావాలంటే నమ్మకంతో తలుపు తట్టు. నన్ను స్తుతించి, ఆరాదించి నాయందు ఆనందించటం మొదలు పెట్టు. నేను దేవుని స్తుతించటం, వందనాలు చెప్పటం మొదలుపెట్టాను. నేను ఎందుకు వందానాలు చెప్తున్నానో నాకు తెలియటం లేదు అయితే నాకేదో సహాయం వస్తుందని తెలుసు. పరలోకంలో నా కొరకు ఏదో తయారు చేయబడుతుందని నమ్మి నేను స్తుతిస్తున్నాను. నేను చాలా చలిలో ఉన్నాను. కాబట్టి నాకు వేడిని అందించటానికి ఎవరో ఒకరిని అయన పంపిస్తున్నాడని నాకు అర్ధం అయింది. ఎంతో ఆలస్యం అవ్వలేదు. తరువాత రోజు ఉదయం నాకు ఒక ఫోన్ వచ్చింది. నాదగ్గర హీటర్ లేదు అనే సంగతి నా స్నేహితుని ద్వారా తెలుసుకుని ఒక వ్యక్తి నాకు ఫోన్ చేశాడు. శుక్రవారం నాటికి నీదగ్గరకు వస్తున్నాను. నేను నీకు ఒక స్టౌ తీసుకురాబోతున్నాను. అది పెద్ద కర్ర స్టౌ. అది నీ కుంపటి కొలిమి దగ్గర నేను ఉంచుతాను అని చెప్పాడు. దేవుడు ప్రత్యేకమైన వాడు. వందనాలు ప్రభువా. పొడవైన నా కథను క్లుప్తంగా చేస్తాను. స్టౌ తీసుకుని వస్తానని చెప్పిన ఆ వ్యక్తి స్టౌ తీసుకువచ్చాడు. నాకు ఒక కంబళి కావాలనే విషయం నేను మర్చిపోయాను. స్టౌ లోపల పెడుతుండగా నాకు ఒక ఫోన్ కాల్ వచ్చింది. జీవిత భీమా కంపెనీవారు మాట్లాడుతు ఎందుకో, ఏమిటో మాకు తెలియదు. మేము మనసును మార్చుకొని మీ కొరకు ఎలక్ట్రికల్ హీటర్ తీసుకొస్తున్నాము. దానికి మేమే డబ్బులు కడతాము. సోమవారం ఉదయానికి నీకు క్రొత్త కుంపటి కొలిమిని ఏర్పరచి మధ్యాహ్నానికి మేము వెళ్లిపోతాము అని చెప్పారు. ప్రభువా ఇది అద్భుతం అని నేను అన్నాను. జీవితా భీమా సంస్థకు చెందిన వ్యక్తిని పంపించారు. అతను అన్నాడు, 20 సంవత్సరాల నుండి పని చేస్తున్నాను. ఈ కంపెనీ వాళ్ళు ఇలా ఎవ్వరికీ చెయ్యలేదు. ఇది చాలా అద్భుతం అన్నాడు. నీ యిల్లంత పొగబారి పోయింది. రంగు కూడా వేసేస్తాను అన్నాడు. ఔను యింటికి రంగు అవసరమై ఉంది. దేవుడు ఏ విషయాన్ని కూడా మర్చిపోడు. దేవునికి తెలుసు నాకు క్రొత్త కంబళి కావాలి అని. నేను జీవిత భీమాకు సంబంధించిన వ్యక్తితో మాట్లాడుతుండగా నా కంబళి నుంచి మంటలు రావడం చూచాను. అమ్మా! దాని గురించి కంగారు పడకు. మేము మీకు కొత్త కంబళి కొనిస్తాము అన్నాడు. దేవుడు నాకు అవసరమైనవి అన్నీ జీవిత భీమా సంస్థవారి ద్వారా ఇచ్చాడు. మీ విషయములో దేవుడు ఎలా సహాయం చేస్తున్నాడో నాకు తెలియదు. కాని ధైర్యంగా ఉండండి. దేవుడు మీ అవసరాలను తీరుస్తాడు. మీ అవసరతల నిమిత్తమై మనుష్యుల వైపు చూడటం మాని, దేవుని వైపు చూడండి. నీవు మనుష్యుల వైపు చూస్తే దేవుడు వాళ్ళ హృదయాలను కఠినం చేసి వాళ్ళు నీకు సహాయం చేయ కుండునట్లు చేస్తాడు. దేవుడు ఎవరిని ఎన్నుకొన్నాడో వారినే వాడు కుంటాడు. ఎవరిని ఆశీర్వదించాలి అనుకుంటాడో వారినే ఆశీర్వదిస్తాడు. దేవుడు ఈ విధంగా తన కార్యాలను జరిగిస్తాడు. మనము దేవుని మీద ఆధారపడకుండా మన భుజబలము మీద, శక్తి మీద ఆధార పడుతున్నాము. దేవుని మహిమ ప్రభావమును ప్రకటించుకునే దినము ఆసన్నమైనది. సర్వసృష్టి దేవుని శక్తిని చూసే

సమయం ఆసన్నమైనది. ఒక సాధారణమైన వ్యక్తిని తీసుకుని అతనిని శ్రమల ద్వారా నడిపించి దీనత్యములోనికి తీసుకుని వచ్చి అతనిని వాడుకోవటానికి దేవుడు ఇష్ట పడుతున్నాడు. **కీర్తనలు 34:2 యెహోవాను బట్టి నేను అతిశయించుచున్నాను. దీనులు దానిని విని సంతోషించెదరు.** దేవుడు దీనత్యములోనికి తీసుకువచ్చే వరకు నీవు ఎదురు చూడాలి. **2వ దినవృత్తాంతములు 7:14 మనకు బాగుగా తెలిసిన వచనము. నా పేరు పెట్టబడిన నా జనులు తమ్మును తాము తగ్గించుకొని ప్రార్ధన చేసి నన్ను వెదకి తమచెడు మార్గములను విడిచిన యెడల, ఆకాశము నుండి నేను వారి ప్రార్ధనలు విని వారి పాపమును క్షమించి వారి దేశమును స్వస్థ పరచుదును.**

నెబుకద్నెజరును ప్రతీ మానవునికి ఒక ఉదాహరణగా చెప్పవచ్చు . ప్రతీ ఒక్కరిలోని ఆత్మకు అతను ప్రతీక. దేవుడు నెబుకద్నెజరును సృష్టించాడు. చాలా మంది దేవుని బిడ్డలు చేసినట్లుగానే అతను కూడా చాలా గర్వించాడు. నెబుకద్నెజరు మంచి హోదాలో ఉన్నాడు. అంతేకాకుండా అతడు మహారాజు. దేవునికి తన బిడ్డలు ఉన్నారు. వారు భూమి మీద రాజులుగా యాజకులుగా ఉన్నారు. నెబుకద్నెజరునకు వచ్చిన కల యొక్కభావమును దానియేలు చెప్పాడు. నెబుకద్నెజరు దేవుని నుండి దూరమై గర్వించి తన్ను తాను హెచ్చించుకున్నాడు.

యేసు ఎప్పుడూ ఆయన పేరు ప్రఖ్యాతల కొరకు పాటు పడలేదు. మనము ఆయనను వెంబడించాలి. ఫిలిప్పీ 2:7 **మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించు కొని తన్ను తానే రిక్తునిగా చేసుకొనెను.** యేసు విధేయతతో తన్ను తాను దీనపరచుకున్నాడు. సేవకునిగా మారాడు. మనిషి వలె రూపు దిద్దుకున్నాడు.

దేవుడు తన బిడ్డలను ఏ స్థాయిలో, ఏ విధానములో వాడు కోవడానికి యిష్ట పడుతున్నాడో దానికి అనుగుణంగా వారిని దీనపరుస్తాడు. దేవుడు నెబుకద్నెజరుకు ఏమి చెయ్యాలనుకుంటున్నాడో అది తెలియ జేసాడు. దానియేలు 5:18 **రాజా చిత్తగించుము, మహోన్నతుడగు దేవుడు మహాద్ధశను రాజ్యమును ప్రభావమును ఘనతను నీ తండ్రీయగు నెబుకద్నెజరునకు ఇచ్చెను.** వేరే మాటలో చెప్పాలంటే ఇదంత నువ్వే చేశావు అనుకుంటున్నావు. ఇవన్నీ పరలోకపు తండ్రే నీకిచ్చాడు. దానియేలు 5:19

**దేవుడు అతనికిట్టి మహాద్ధశ ఇచ్చినందున తాను ఎవరిని చంపగోరెనో వారిని చంపెను ఎవరిని రక్షింపగోరెనో వారిని రక్షించెను. ఎవరిని హెచ్చింప గోరెనో వారిని హెచ్చించెను. ఎవరిని పడవేయ గోరేనో వారిని పడవేసెను, కాబట్టి సకల రాష్ట్రములును జనులును ఆయా భాషలు మాట్లాడు వారును అతనికి భయపడుచు అతని యెదుట వణకుచు నుండిరి. నెబుకద్నెజరు** ప్రస్తుత అమెరికా సంయుక్త రాష్ట్రాలకు ప్రతీక. ప్రస్తుత అమెరికా ఏస్థితికి దిగజారిపోయిందో అందుకు నెబుకద్నెజరు జీవితము ప్రతీకగా నిలుస్తుంది. దానియేలు 5:20-21 **అయితే అతడు మనస్సున అతిశయించి, బలత్కారము చేయుటకు అతని హృదయమును కఠినము చేసుకొనగా దేవుడు అతని ప్రభుత్వమును అతని యొద్దనుండి తీసివేసి అతని ఘనతను పోగొట్టెను. అప్పుడతడు మానవులయొద్దనుండి తరుమ బడి పశువుల వంటి మనస్సు గలవాడాయెను.** మరో మాటలో చెప్పాలంటే అతను లోక సంబంధిలా మారిపోయాడు. లోక సంబంధు లందరిలాగా లోకములో జీవిస్తున్నాడు. అతడు దేవుని ఎరిగిన వ్యక్తిగా లేడు. గర్వము కారణముగా పతనమయి పోయి దేవుడు తనకిచ్చిన హోదాను వైభవాన్ని కోల్పోయాడు. నెబుకద్నెజరు ఏడు కాలములు శిక్షను

అనుభవిస్తాడు అని ప్రభువు చెప్పినట్లుగా వాక్యము చెప్తుంది. 1993వ సంవత్సరంలో అమెరికా సంయుక్త రాష్ట్రాల గురించి ప్రభువు ఇదే చెప్పాడు. అది 1993లోనే ప్రారంభమవుతుందని చెప్పాడు. నెబుకద్నెజరును శిక్షించటం ఒక పద్ధతి ప్రకారం జరిగింది. ప్రతీ మానవుడు ఈ శిక్షణా పద్ధతి ద్వారా వెళతాడు అని నీకు తెలుసా? జీవనదికి ఇవతల వైపు వున్నా అవతల వైపు వున్నా ప్రతీ ఒక్కరు ఇలాంటి కఠినమైన శిక్ష ద్వారా వెళతారు. దేవుడు దహించు అగ్నియై యున్నాడు. దేవుని రాజ్యానికి వ్యతిరేకముగా ఉన్న ప్రతీ దానిని దహించి వేస్తాడు. దేవుడు దహించు అగ్ని. దహించు అగ్ని అనగా ఏమిటి? తన స్వభావానికి వ్యతిరేకముగా ఉన్న దేనిని అయినా సరే దహించి వేయటం. ఆయన మనకు ఏమి చెప్తున్నాడో దానిని చూసేంతవరకు మనలను శ్రమల ద్వారా నడిపించేదే దహించు అగ్ని. ఆవిధంగా నేను చాలా విషయాల్లో బాధ అనుభవించి తెలుసుకున్నాను. భాదపడే సమయంలో నాకు జరుగబోతున్నది ఏమిటో నాకు తేలియ లేదు. దేవుడు ఎప్పుడూ సరియైన పనులే చేస్తాడని నేను నేర్చుకున్నాను. మన అభిప్రాయాలు పూర్తిగా వ్యర్ధమైనవే. నేను ఈ విషయాన్ని గ్రహించినా గ్రహించక పోయిన దేవుడు ఎప్పుడూ నన్ను సరియైన మార్గంలోనే నడిపాడు. దేవుని అనుమతి లేకుండా ఏదీ మనదారికి ఎదురు రాదని నేను నేర్చుకొన్నాను. దేవుని ప్రేమించే వారికి సమస్తమును సమకూడి జరుగు తాయని నేర్చుకున్నాను. నాకు ఏమి జరిగిన, దాని నుండి ఒక మంచి పాఠమును నేర్చుకున్నాను. ఈ పాఠము అప్పటికప్పుడు నేర్చుకున్నది కాదు. ఒక క్లిష్ట పరిస్థితి నుండి బయటపడే వరకూ దానివలన కలిగే ఫలితమేమిటో నీవు తెలుసుకోలేవు. దేవుడు క్రమ క్రమంగా నీవు అవగహనలోనికి వచ్చేటట్టు చేస్తాడు. <u>యాకోబు 1:2 **నా సహోదరులారా మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు అది మహానందమని యెంచుకొనుడి**</u>. ప్రతి విషయానికి ఫిర్యాదు చేనస్తూ మనసులో సణుక్కొంటూ ఉండమని దేవుని వాక్యము చెప్పుట లేదు కదా! దేవుని యెదుట పిచ్చివానివలె గంతులు వేయమని కూడా చెప్పటం లేదు. మీరు రకరకాల పరీక్షలకు లోనవుతున్న పుడు వాటినన్నిటిని మహానందంగా ఎంచుకోవాలని చెప్తుంది. <u>యాకోబు 1:5, **మీలో ఎవనికైనను జ్ఞానము కొదువుగా ఉన్న యెడల అతడు దేవుని అడుగవలెను. అప్పుడది అతనికి అనుగ్రహింపబడును. ఆయన ఎవనిని గద్దింపక అందరికిని ధారాళముగా దయచేయువాడు.**</u> నీవు ప్రస్తుతం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితి నీకు ఎందుకు కలిగిందో అర్ధం చేసుకోవాలంటే నీకు జ్ఞానము కావాలి. నీవు అనవచ్చు, నీవు చెప్పేదంత బాగుంది జాయిసీ కాని దేవుడు ఎప్పుడూ నాతో మాట్లాడటం నేను వినలేదే? ఆయన ఎప్పుడూ నాకు ఏమి చెప్పలేదు అని నీవు అనవచ్చు. దానికి నా సమాధానం ఏమిటి అంటే,నీవు ఎంతకాలమైన ఆయన తలుపు తట్టుతూనే ఉండాలి. అప్పుడు ఆయన నీకు జవాబిస్తాడు.

ఆయన నుండి నీకు జవాబు కావాలంటే ఆయన్ని వెంబడించు. అప్పటికప్పుడే జవాబు వచ్చెయ్యాలని ఆశించకు. కాని బైబిలులో చెప్పబడిన స్త్రీవలె తలుపు తట్టుతూ వుండు. బైబిలు చెప్తుంది, ఆ స్త్రీ తలుపు తట్టుతూ వుండగా ఆయన జవాబు ఇచ్చాడు. నీవు వెదుకు నీకు దొరుకుతుంది. తట్టు తీయబడును. నీవు అనవచ్చు దేవుడు నాకు చెప్పదలచుకున్నపుడు ఆయనే చెప్తాడు. నాపనులు నేను చేసుకుంటాను అని. కాని అది సరైనది కాదు. దేవుడు అంటాడు వెదుకు, అడుగు, తట్టు అంటాడు. క్రైస్తవులందరూ సోమరులుగా ఉంటున్నారు. మనము దేవుని వెంబడించటం ఆయనతో మాట్లాడం ఆయన కిష్టం. నిశ్శబ్దమైన మైల్లనైన

స్వరం ఆయనది. నీవు ఆ స్వరం వినడం నేర్చుకోవాలని ఆయన ఆశిస్తున్నాడు. నీ తలంపుల ద్వారా ఆయన మాట్లాడతాడు. ఈ తలంపులు నీవు ఆలోచించకుండానే హటాత్తుగా నీమనసులో నుండి రావటం నీవు గమనిస్తావు. ఇవి నీకు శాంతినిస్తాయి. ఈ తలంపులకు సంబంధించిన విషయము నీ మనసులో ఉండనే ఉండదు. ఈ తలంపు నీ నుండి వచ్చినది కాదని నీకు తెలుస్తుంది. ఏదో తెలియని చోటనుండి ఈ తలంపు బహిర్గతం అవుట నీవు చూస్తావు. దేవుడు నీ శ్రద్ధను గమనిసస్తా ఉంటాడు. ఆయన నీతో మాట్లాడటం లేదు అంటే ఆయన ఇశ్రాయేలీయులకు చెప్పిన విషయాన్నే నీకు చెప్తున్నాడు. ఆయన వాక్యాన్ని చదవాలి, ఆయన వాక్యమును నమ్మాలి, ఆవాక్యము మన జీవితాలకు అన్వయించుకోవాలి. ఆయన వాక్యం నీలో ఎంత వరకు వుందో నీకు తెలియజేస్తాడు. నీవు సమస్యలలో ఉన్నప్పుడు దానిని ఎలా ఎదుర్కోవాలో వాక్యం నీకు తెలియచేస్తుంది. ఆయన వాక్యంలో ఏమి చెప్తున్నాడో అది గనుక నీవు నమ్మితే దానిని ఆచరణలో పెట్టాలి.

నెబుకద్నెజరు జీవితం ఏవిధమైన ముగింపునకు వచ్చిందో చూడండి. ఆవిధంగానే అమెరికా కూడా ముగింపుకు రాబోతుంది. దానియేలు 4:34 **ఆకాలములు గడచిన పిమ్మట నెబుకద్నెజరను నేను......** కొంతమంది దేవుని బిడ్డల లోకసంబంధమైన జీవితానికి ముగింపు కలుగుతుంది. వారు క్రీస్తులో మరణించిన వారని వారు తమ సొంతము కాదని వారు క్రీస్తుకు చెందిన వారని అర్ధం చేసుకునే స్థితికి వారు వస్తున్నారు. దానియేలు 4:34 వచనము కొనసాగిస్తే **ఆకాలము గడచిన పిమ్మట నెబకద్నెజరు అను నేను మరల మానవ బుద్ధిగలవాడనై నాకండ్లు ఆకాశము తట్టు ఎత్తి.....** అక్కడ నెబుకద్నెజరు దీనత్వములోనికి రావటానికి దేవుడు ఒక పద్ధతిని అనుసరించాడు అని మనకు తెలుసు. అయితే ఆ పద్ధతి తరువాత అతని కళ్ళు ఎక్కడ ఉన్నాయో గమనించండి. అతని మనసు పరలోక రాజ్యం వైపు ఉంది. అతని మనసు దేవుని వైపు దేవుని మార్గాల వైపు త్రిప్పబడి ఆత్మీయ అవగాహనలోనికి తిరిగి రావటం జరిగింది. వినయ విధేయతలోనికి రావడం కారణంగా అతని మనసుకు జ్ఞానోదయం అయింది.

న్యూయార్క్‌లో సెప్టెంబరు 11 వ తేది సంఘటన తరువాత వేలకొలది ప్రజలు ప్రార్ధనకు వెళుతున్నారని ప్రసార సాధనాలు చెప్తున్నాయి. మనిషికి దేవుని యెడల శ్రద్ధను తీసుకు రావటానికి ఇలాంటి పరిస్థితులు అనుమతిస్తాడు. ఇది చాలా సిగ్గు కరమైన విషయము. దానియేలు 4:34లో నెబుకద్నెజరు చాలా ఆ శక్తికరమైన విషయాన్ని చెప్పాడు. **చిరంజీవి సర్వోన్నతుడునగు దేవుని స్తోత్రము చేసి ఘనపరచి స్తుతించితిని.** ఇప్పుడు దేవునికి కొద్ది గౌరవాన్నిస్తున్నాడు. కొన్నిసార్లు పిల్లలను మీరు ప్రేమించి బుద్ధి చెప్తున్నపుడు వారు మిమ్మల్ని గౌరవించరు. మీయింటి నుండి బయటికి వెళ్ళిన తరువాత మీలాంటి భాధ్యతలు వారు నిర్వహించవలసి వచ్చేంతవరకు వారు మిమ్మల్ని ప్రశంసించలేరు. ఆ విషయము వారికి పిల్లలు కలిగినపుడు మాత్రమే తెలుస్తుంది. అప్పుడు అంటారు, మమ్మీ నువ్వు అన్ని సంవత్సరాలు మమ్మల్ని ఎలా భరించావో కాని ఇప్పుడు మాత్రం నిన్ను అభినందిస్తున్నాము అంటారు. ప్రజలు వారి అనుభవంలోకి వచ్చేవరకు దేనిని, ఎవరినీ అభినందించ లేరు. జీవిత విధానము అది.

ఈ శిక్షణా విధానము వలన నెబకద్నెజరు మాట తీరే మారిపోయింది. దానియేలు 4:35 **భూ నివాసులందరు ఆయన దృష్టికి ఎన్నికకు రానివారు. ఆయన పరలోక సేన యెడలను భూ నివాసుల యెడలను తన చిత్తము చొప్పున జరిగించు వాడు ఆయన చేయి పట్టుకొని నీవేమిచేయుచున్నావని ఆయనతో చెప్పుటకు ఎవడును సమర్ధుడు**

**కాదు.** నెబుకద్నెజరు తననుగురించి చెప్పుకోవటానికి ఏమీలేదు, తనలో ప్రతీది జరిగించువాడు దేవుడే అనే విషయాన్ని గ్రహించగలిగాడు. దేవుడు ఆయన చిత్తము చొప్పున జరిగించుకుంటాడు. దేవునికి పరలోక రాజ్యంలో సొంత సైన్యం ఉంది. దానిలో నీవు ఒక భాగము మాత్రమే. నెబుకద్నెజరు చివరకు ఏమి తెలుసుకున్నాడు అంటే దేవుడు సరియైనవాడు, సరియైనదే చేస్తాడు . దేవుడు మానవుని యెడల ఎలాంటి ప్రణాళిక కలిగియున్నాడో ఆ ప్రణాళికను ఆయన ఖచ్చితంగా జరిగిస్తాడు అని తెలుసుకున్నాడు. **దానియేలు 4:36 ఆసమయమందు నా బుద్ధి మరల నాకు వచ్చెను. రాజ్య సంబంధమగు ప్రభావము ను నా ఘనతయు నా మంత్రులు ను నా క్రింది అధిపతులును నాయొద్ద ఆలోచన చేయ వచ్చిరి....** దేవుడు తీసి వేసిన ప్రతీ దానిని మరల తిరిగి ఇచ్చాడు. యోబు విషయంలో ఏమి చేశాడు? యోబును దీనునిగా చేశాడు. యోబుకున్న సమస్తమును తీసి వేసి మరల తిరిగి రెండంతలుగా ఇచ్చివేశాడు.

సొలొమోను ను చూడండి. ఈలోక సంబంధమైన ధనాన్ని ఆశించలేదు. దేవుని జ్ఞానాన్ని కోరుకున్నాడు. దేవుడు జ్ఞానముతో పాటు సంపదను, దీర్ఘ ఆయుష్షును కూడా ఇచ్చాడు. ఎందుకంటే సొలొమోను వాటిలో దేనిని కోరుకోలేదు. కాని దేవుని తెలుసుకోవాలని ఆశించాడు. **దానియేలు 4:36** ను కొనసాగిస్తే **నా రాజ్యము నాకు స్థిరపడగా నేను మరియెక్కువ ఘనత నొందితిని. ఈ లాగు నెబుకద్నెజరు అను నేను పరలోకపు రాజు యొక్క కార్యములన్నియు సత్యములును, ఆయన మార్గములు న్యాయములునై యున్నవనియు, గర్వముతో నటించు వారిని ఆయన అణుప శక్తుడనియు ఆయనను స్తుతించుచు కొనియాడుచు ఘనపరచు చున్నాను.**

ఎవరయితే తన స్వంత చిత్తాన్ని , అహాన్ని, గర్వాన్ని అనుసరించి నడుస్తారో వారిని ఆయన తగ్గించటానికి సమర్థుడు.

మనము ప్రభువు దినములో ఉన్నాము అనే విషయాన్ని ధ్యానించటానికి యెషయా గ్రంధము 2వ అధ్యాయము మంచి వాక్యభాగమై యున్నది. ఈ అధ్యాయంలో ఏమి చెప్పబడింది అంటే అహంకారాతిశయముగల ప్రతీది కూడా తగ్గించబడును. ఇది చాలా ఆశక్తి కరమైనది. క్రీస్తు అనే బండలో దాక్కోవటానికి ఇదే సమయం. దేవుని ఉగ్రతదినము నుండి తప్పించబడటానికి ఇదే మంచిసమయం. **యెషయ 2:11** లో ఈ విధంగా వుంది. **నరుల అహంకార దృష్టి తగ్గింపబడును. మనుష్యుల గర్వము అణగ ద్రొక్కబడును. ఆదినమున యెహోవా మాత్రమే ఘనత వహించును.** ఆదినమున సైన్యముల కధిపతి యగు యెహోవా మాత్రమే ఘనత వహించును అనే విషయము నీకు ఆనందాన్ని కలిగించటం లేదా? మహిమ, ఘనత ప్రభావాలు ఆయనకే చెందుతాయి. **యెషయా 2:12** లో ఈ విధంగా ఉంది. **అహంకారతిశయముగల ప్రతీ దానికిని జౌన్నత్యముగల ప్రతీ దానికిని విమర్శించు దినమొకటి సైన్యముల కధిపతియగు యెహోవా నియమించియున్నాడు. అవి అణగ ద్రొక్కబడును. ఔన్నత్యము కలిగి అతిశయించు లెబానోను దేవదారు వృక్షములన్నిటికిని బాషాను సింధూర వృక్షములన్నిటికిని ఎత్తైన మెట్లకన్నిటికిని....** లెబానోను దేవదారు వృక్షములు, బాషాను సంధూర వృక్షములు దేవుని బిడ్డలకు సాదృశ్యముగా ఉన్నాయి. వారిలోఉన్న అహంకారమును దహించి వేయును. ప్రజల మనసులలోని మానసిక స్థితిగతులు గురించి చెప్పేటపుడు పర్వతాలను సాదృశ్యంగా చెప్తారు. **యెషయ 2:15** లో ఈవిధంగా ఉంది. **ఉన్నతమైన ప్రతీ గోపురమునకును, బురుజులుగల ప్రతీ కోటకును....** యెషయా, 2:17-18 వరకు **అప్పుడు నరుల**

**అహంకారము అణగ ద్రొక్క బడును. మనుష్యుల గర్వము తగ్గింవబడును ఆదినమున యెహోవా మాత్రమే ఘనత వహించును విగ్రహములు బొత్తిగా నశించి పోవును.** ఇవన్ని ఆయన ఎందుకు చేస్తున్నాడు అంటె ఆయన లేకుండా మానవునికి జీవితమే లేదు. ఈ సత్యము తెలియకుండా మానవుడు ఆయన పూర్తి ప్రేమను అనుభవించలేడు. దేవుని కోపం అంటే మరేదో కాదు ఆయన చిట్ట చివరి ప్రేమ అని నేను నేర్చుకున్నాను. మనుష్యుల మనసులను, జీవితాలను చక్కదిద్దే శక్తి దేవుని ప్రేమకి తప్ప మరి దేనికి లేదు.

ఫిలిప్పీ 2:10-11 అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమి మీద ఉన్న వారిలోగాని, భూమిక్రింద ఉన్న వారిలో గాని, ప్రతీవాని మోకాలును యేసు నామమున వంగునట్లును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనుట్లును దేవుడు ఆయనను అధికంగా హెచ్చించి, ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను. దేవుడు సృష్టించిన ప్రతీ మనిషి సృష్టింపబోయె ప్రతీమనిషి చివరకు యేసు ప్రభువుయొక్క అధీనములోనికి రావలసిందే. ఇది న్యాయ నిర్ణయము కాదా? కొంతమంది గాడిదలవలె ఎదురు తిరుగుతున్నారు. వారు యేసుక్రీస్తుకు ఆయన ప్రేమకు తమ్మును తాము అప్పగించు కొనకుండా తమకొరకు నరకాన్ని సృష్టించుకుంటున్నారు. దేవుడు చాలా మంచివాడు. ఆయన మన యెడల కలిగియున్న ఆయన ప్రణాళికను మనం అర్థం చేసుకొవాలని ఆశ పడుతున్నాడు. ఆయన ఒక విషయాన్ని తెలియ చేశాడు. అదేమంటే నీవు 6వ రోజు, 7వ రోజు, 8వ రోజు, 9వ రోజు కలిగియున్నావు. క్రీస్తులోఆత్మీయ ఎదుగుదలకు ఇది ఒక పద్ధతి. దేవుడు మానవుని 6వ రోజు సృష్టించాడు, మానవుడు తన అవిధేయతను బట్టి ఆ ఆత్మసంబంధమైన స్థితినుండి పడిపోయి సహజ మనిషిగా మారి పోయాడు. అతను సొంత ఆలోచనను అనుసరించి పడిపోయాడు కాబట్టి అతను ఆత్మసంబంధమైన వ్యక్తి ఎప్పటికీ కాదు. మనిషి కష్టపడి పని చెయ్యవలసి వచ్చింది. అంతేకాదు తన కుటుంబం అక్కరలను గురించి దిగులు పడవలసిన పరిస్థితి వచ్చింది. తన ప్రాణమునకు సుఖ శాంతులు లేకుండా పోయింది. మానవుని ఆలోచనలు అతనికి జీవాన్ని తెచ్చిపెట్ట లేకపోయాయి. తరువాత యేసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడు. ఆయన అంటాడు నీవు తిరిగి జన్మించవలసి ఉంది అని. నీవు తిరిగి జన్మించిన తరువాత నీవు ఆత్మసంబంధమైన వ్యక్తివని గ్రహించగలుగుతావు. కాబట్టి నీవు వెనుకకు తిరిగి మరల 6వ రోజుకు వెళ్ళకూడదు. ఎందుకనగా యేసుక్రీస్తు ఆ 6వ రోజు చేయబడిన ఆ పాత మనిషిని తీసుకెళ్ళి సిలువమీద వ్రేలాడ దీశాడు. నీవు మరల తిరిగి 6వ రోజుకు వెళ్లినపుడు నీవునను (సొంత యిష్టం మరియు శారీరక స్వభావము) సత్యమునకు వ్యతిరేకముగా గ్రుడ్డిదై పోతుంది. జీవమా? మరణమా? అనేది ఈరోజే నిర్ణయించుకో. శరీరానికి శరీరేచ్ఛలకి లోంగిపోతుంటే మరల 6వ రోజుకు వెళ్ళి మరణాన్ని కోరుకుంటున్నావు అని గుర్తుంచుకో.

మనము జీవము కొరకు ఉన్నాము. క్రీస్తే ఆ జీవము అని మనం గ్రహించి ఆయునతో నడిచినట్లయితే జీవాన్ని పొందుకుంటాము. జీవాన్ని, సమృద్ధియైన జీవాన్ని నీవు కలిగియుండాలని ఆయున కోరుకుంటున్నాడు. నీ 6వ రోజును విడిచిపెట్టినపుడు నీ జీవము సమృద్ధియైన జీవముగా మార్చ బడుతుంది. నిన్ను నీవు మరణించిన వానిగా పరిగణించు కోవాలి. ఆ పాత మనిషి నీటి బాప్తీస్మము ద్వారా సమాధి చేయబడతాడు. నీటిలో నుండి క్రొత్త జీవితముతో నీవు తిరిగి లేస్తావు. నీ జీవితము నీది కాదు. ప్రతి దినము ఆయున ఆత్మద్వారా నడిపించ బడతావు. 7వ రోజు దేవుడు నిన్ను పరిపూర్ణత గలవానిగా చేస్తాడు.

ఆయన నీతో ఉంటూ నిన్ను పరిపూర్ణత లోనికి నడిపిస్తూ ఆయన మహిమకు నిన్ను మారుస్తూ ఆయన ప్రియ కుమారుడైన క్రీస్తు పోలికలోనికి నిన్ను తీసుకు వస్తాడు. 7వ రోజు 8వ రోజుకు నడిపిస్తుంది. 8వ రోజు నీవు ఆత్మ ఫలాలను ఫలించవలసి ఉంది. క్రీస్తును నీ జీవితం ద్వారా ఈ లోకానికి ప్రత్యక్ష పరచవలసి ఉంది. 9వరోజు 9వ గడియ. యేసుకు తెలుసు 9వ గడియ అనేది ఆయన ఎదుర్కొనవలసి ఉందని. పాత నిబంధనలో 9వ రోజు 9వ గడియ దహనబలి అర్పించబడింది. ప్రభువు మనకు చెప్తున్నాడు. మనము 9వ గడియలో ఉన్నాము. మార్కు 15:34 **మధ్యాహ్నము 3 గంటలకు యేసు ఎలోయీ, ఎలోయీ, లామా సబక్తానీ అని బిగ్గరగా కేక వేసెను. ఆ మాటకు నా దేవా నా దేవా నన్ను ఎందుకు చెయ్యి విడిచితివని అర్థము.** అప్పుడు భూమి యంత చీకటి కమ్మెను. ప్రస్తుతము ప్రపంచము చీకటి కమ్ముతున్న పరిస్థితిలో ఉంది. చీకటి అనగా భయము, సందేహము, అవిశ్వాసము. యేసు క్రీస్తు మరణము వరకు విధేయత చూపించాడు.

పౌలు ఇలా ప్రాధేయ పడుతున్నాడు. నేను ఈ రోజు ఇక్కడ నిలువబడి అందరినీ ప్రాధేయ పడుతున్నాను. సహోదారు లారా సజీవ యాగముగా శరీరముల ను దేవునికి సమర్పించు కొనుడని మిమ్ములను బ్రతిమాలు కొను చున్నాను. ఇది దేవునికి అనుకులమైన సేవ. దేవా నా నుండి ఏమి కోరుకొంటున్నావు? ఆయన నీ శరీరమును కోరు కుంటున్నాడు. ఆయన నిన్ను ఉపయోగించు కోవాలనుకుంటు న్నాడు. కాని అది సజీవయాగం. నీవు దేవునికి సమర్పించుకున్నప్పుడు నీవు జీవించటం మొదలు పెడతావు. 9వ రోజు ఆ యాగము దహించ బడుతుంది. దేవుడు తన బిడ్డలయిన కొందరిని దహించి ఆయన మందిరములో ఆయన మహిమతోను ప్రభావముతోను నింపుటకు సిద్ధంగా ఉన్నాడు.

యేసు చివరి వరకు విధేయత కనుపరచాడు. తనను తాను తండ్రికి బహుమతిగా ఇచ్చుకున్నాడు. మొదటిగా జరిగిన విషయం ఏమిటంటే దేవాలయపు తెర పైనుండి క్రిందికి రెండుగా చినిగెను. లోక సంబంధమైన మనస్సు పూర్తిగా దహించి వేయబడింది.నీవు పూర్తిగా దేవుని స్వాధీనములోనికి రావటం ద్వారా ఆయన మహిమా ప్రభావములు ఈ లోకానికి ప్రత్యక్ష పరచుకోగలడు.

ఎవరయితే తననుతాను దేవునికి పరిపూర్ణంగా అప్పగించు కుంటారో వారిని దేవుడు తన మహిమ కొరకు వాడుకుంటాడు .

యేసు ఆయన ఆత్మను అప్పగించినపుడు దేవాలయపు తెర పై నుండి క్రిందికి చినిగినపుడు అక్కడ భూకంపం కలిగింది. **మత్తయి 27:50-51 యేసు మరల బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను. అప్పుడు దేవాలయముపుతర పై నుండి క్రిందికి రెండుగా చినిగెను. భూమి వణికెను. బండలు బ్రద్దలాయెను.** యేసుక్రీస్తు చనిపోయి తిరిగిలేచాడు. ఆయనే మొదటిగా చనిపోయి తిరిగి లేచినవాడు. యేసు మరణించి పునరుత్థానము చెందాడు. మత్తయి 27:52-53 సమాదులు తెరువబడెను. నిద్రించిన అనేక మంది పరిశుద్ధుల శరీరములు లేచెను. వారు సమాధులలో నుండి బయటకి వచ్చి ఆయన లేచిన తరువాత పరిశుద్ధ పట్టణములో ప్రవేశించి అనేకులకు అగపడిరి. గతించిన వారిలో అనేకమంది సమాధులలో నుండి బయటికి వచ్చి యేసుతో పాటు యెరుషలేము పట్టణములో నడచిరి. గడచిన కాలంలోఅనేకమందిని దేవుడు దహించిన కారణంగా వారు పునరుత్థానంలో ప్రవేశించ గలిగారు.

సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలలో గురుతులు చూస్తున్నపుడు దేవుని రాకడ సమీపంగా ఉందని నీవు తెలుసుకోవాలి. ఆయన మేఘమును ప్రభావముగా ధరించుకొని ఆయన బిడ్డలతోవస్తున్నాడు. ఆయన

ప్రభువుగా రాబోతున్నాడు. ఇది శుభవార్త. నిరీక్షణతో ఎదురుచూడు.

దేవుడు ఆయన ప్రేమలో అభివృద్ధి చెందటానికి, ఆయనలో ఆనందించటానికి ఆయన విశ్రాంతిలో ప్రవేశించటానికి ఆయన అవలంబించే విధానములోనికి నీవు రావాలని ఆశిస్తున్నాడు. భయములో, అవిశ్వాసములో ఉండవద్దు. జీవితం ఆనందకరమైనది. జీవితం అద్భుతమైనది.

నేను 26 సంవత్సరాలు లోర్టన్ జైలులో సేవ చేస్తుండగా చాలా మందిని అక్కడ చూశాను. వారిలో చాలమంది సంతోషంగా నవ్వుతూ ఉండటం చూశాను. అక్కడి పరిస్థితులు వారిపై ప్రభుత్వం చేయటానికి వారు అనుమతించ లేదు. వారే అక్కడి పరిస్థితులపై అధికారం చేయగలిగారు. ఇదంతా వారు అభివృద్ధి చేసుకున్న మనసును బట్టి జరిగింది. నీవు ఆలోచించిన దానిని బట్టి నీవు నమ్మినదానిని బట్టి నీ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఆధారపడి ఉంటాయి. మానవుడు అతని హృదయంలో అనుకున్న దానిని బట్టి అతడు చేస్తాడు. నీవు ఏ పరిస్థితిలో ఉన్నప్పటికీ, ఎలాంటి సమస్యను నీవు ఎదుర్కొంటున్నప్పటికి ప్రతీ విషయంలోను దేవునికి కృతజ్ఞతలు తెలియ జేయటం అనేది దేవుని చిత్తమై యున్నది. ఏ పరిస్థితిగుండా వెళుతున్నప్పటికి దానిని ఆనందంగా ఎంచుకొని దేవుని స్తుతించు. అప్పుడు నీ సమస్య నీమీద అధికారం చెయ్యదు. ఎందుకనగా నీమనసును ఈ లోకం వైపు కాక దేవునివైపు ఎత్తు కున్నావు కాబట్టి.

దీనత్వము కలిగిఉండు. ఆయనే దేవుడని తెలుసుకో. విధేయత కలిగియున్నట్లుగా నాటకాలు ఆడటం ఆయనకిష్టం ఉండదు.

**మీకా 6:8 ఈ విధంగా చెప్తుంది. మనుష్యుడా ఏది ఉత్తమమెూ అది నీకు తెలియ జేయబడి యున్నది. న్యాయముగా నడచు కొనుటయు కనికరమును ప్రేమించుటయు దీన మనస్సు కలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు ఇంతే గదా యెహోవా నిన్ను అడుగు చున్నాడు.**